రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి

- యంత్రాల వినియోగంతో ఖర్చు ఆదా
- కూలీల కొరతను అధిగమించే అవకాశం
- జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్

నెక్కొండ: రెడ్లవాడలో వరినాట్లను పరిశీలిస్తున్న ఉషాదయాళ్

నెక్కొండ, జూలై 19: రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తే లాభసాటిగా ఉంటుందని జిల్లా వ్యావసాయ అధికారి ఉషాదయాళ్ సూచించారు. రెడ్లవాడలో కుప్పల బాలరాజు వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం యంత్రాలతో వరి నాట్లు వేసే విధానంపై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ యంత్రాలతో నాట్లు వేస్తే ఎకరాకి కేవలం రూ. 5 వేల ఖర్చు మాత్రమే అవుతుందని, నారుమడి, నారు మోసే ఖర్చులు తగ్గుతాయని, ఎకరానికి 12 కిలోల విత్తనం మాత్రమే సరిపోతుందని వివరించారు. యాంత్రీకరణ పద్ధతిలో నాటు వేయడం వల్ల సాళ్లలోకి గాలి, వెలుతురు విశాలంగా ప్రవేశించి చీడపీడల ఉధృతి తగ్గుతుందని, తద్వారా దిగుబడి పెరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో ఏవో నాగరాజు, ఏఈవో లోచన్, రైతులు మాలోత్ శివలాల్, మూడు శ్రీను, బండి రాజు, సభావత్ రంజిత్, లింగయ్య, గట్టయ్య పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

నర్సంపేటరూరల్: రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను విధిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్ అన్నారు. మండలంలోని రాజుపేట, ముత్తోజిపేటలో ఆమె వరి, పత్తి, మక్కజొన్న పంటలను పరిశీలించారు. వరి, పత్తి, వేరుశనగ, మక్కజొన్న పంటల సాగులో రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలన్నారు. వరి సాగు చేసే ముందు పచ్చిరొట్టను సాగు చేసి భూమిలో కలియదున్నాలని సూచించారు. వరిలో వచ్చే వివిధ తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. ఆమె వెంట ఏవో కృష్ణకుమార్, ఏఈవోలు మెండు అశోక్, మండల భరత్, నవీన్ ఉన్నారు.

రుణమాఫీతో రైతు కుటుంబాలకు మేలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి

సంగెం/నర్సంపేటరూరల్, జూలై 19: రుణమాఫీతో రైతు కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంగెం మండలంలో జరిగిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వంజరపల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, నాయకులు ఎం.రమేశ్, ఏపీఆర్, సంపత్‌రెడ్డి, నరహరి పాల్గొన్నారు. రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ నర్సంపేట పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

మధ్యాహ్న భోజనం గురించి అడుగుతున్న అదనపు కలెక్టర్

సంగెం/పర్వతగిరి, జూలై 19: పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. మండలంలోని గవిచర్ల జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. అనంతరం అదే పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. తర్వాత కార్యదర్శితో మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పనులు బాగుండాలని, వరంగల్–నెక్కొండ ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలను నాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంఈవో ఎన్.విజయ్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిదులు సంపత్ రెడ్డి, దొనికెల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, ఏపీఎం కిషన్ పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు జడ్పీహెచ్ఎస్, పల్లెప్రకృతి వనం, మల్యాతండాలో రైస్‌మిల్‌ను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న టాయిలెట్ బ్లాక్ రిపేర్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు తదితర పనులను పరిశీలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానా

కాశీబుగ్గ, జూలై 19: వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 11మందికి రూ.14 వేల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడిన వా హనదారుడికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, KORRA RAJESHWARI (New Name), previously called KORRA VEDA SRI (Old Name), R/o. H.No. 3-13, Pegadapally Village, Mahamutharam Mandal, Jayashankar Bhupalpally District- 505503, T.S., India. and solemnly declare.

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

వేణు(ఫైల్)

కాశీబుగ్గ, జూలై 19: ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ రామన్నపేటలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రామన్నపేట ప్రాంతంలోని ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన మార్కంటి వేణు(54) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొన్నేళ్లుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన అతడు ఇంట్లో ఫ్యాన్‌కు చీరెతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు.

'పార్టీలో గ్రూప్ తగాదాలను ఉపేక్షించం'

హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

రాయపర్తి, జూలై 19: పార్టీలో గ్రూప్ తగాదాలను ఉపేక్షించబోమని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు మాచర్ల ప్రభాకర్, మచ్చ రమేశ్, నీలయ్య గోవర్ధన్‌రెడ్డి, వనజారాణి, పాల్వంచ కోటేశ్వర్, నర్సయ్య, గోవర్ధన్‌రెడ్డి, గౌస్‌ఖాన్, ఉస్మాన్, రఫీక్ సమ్మయ్య పాల్గొన్నారు.

కలెక్టర్ విస్తృత పర్యటన

- మండలంలో ఐదున్నర గంటలపాటు ఆకస్మిక తనిఖీలు
- పీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది గైర్హాజర్‌పై ఆగ్రహం
- షోకాజ్ నోటీసుల జారీ
- బొల్లికొండలో ఇద్దరు టీచర్లు, ఒకే విద్యార్థి హాజరుపై విస్మయం
- కార్యాలయాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచన

నెక్కొండలో డాక్టర్ కోసం వేచిచూస్తున్న పేషెంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్

బొల్లికొండ యూపీఎస్‌లో హాజరైన ఒకే విద్యార్థితో పాఠం చదివిస్తున్న కలెక్టర్

నెక్కొండ, జూలై 19: నెక్కొండ మండలంలో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఐదున్నర గంటలపాటు కలెక్టర్ డాక్టర్ సత్య శారద విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీతోపాటు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉదయం 10.15 గంటలకు తనిఖీ చేయగా, వైద్య సిబ్బంది ఒక్కరే హాజరయ్యారు. విధులపై నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారి, వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కోసం వేచి ఉన్న పేషెంట్లతో కలెక్టర్ మాట్లాడారు. దవాఖాన పరిస్థితిని చక్కబెట్టాలని తహసీల్దార్ రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం బొల్లికొండ యూపీఎస్‌ను తనిఖీ చేశారు. అక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తుండగా కేవలం ఒక విద్యార్థి మాత్రమే పాఠశాలకు హాజరు కావడంపై కలెక్టర్ విస్మయం చెందారు. ఉన్న ఒక విద్యార్థిని పాఠం చదవమని కలెక్టర్ కోరగా.. చదవలేదు. పైగా కలెక్టర్ ఉండగానే స్కూల్ నుంచి వెళ్లిపోవడం కొసమెరుపు.

వారం రోజుల్లో చదవడం నేర్పించాలి

వారం రోజుల్లో విద్యార్థికి అక్షరమాల నుంచి పదాలు, వాక్యాలు చదవడం నేర్పించాలని, వారం రోజులపాటు ఒక్కో అధికారి పాఠశాలను సందర్శించి తనకు ఫొటోలను పంపించాలని కలెక్టర్ తహసీల్దార్‌ను ఆదేశించారు. పాఠశాలలోని ఆరుగురు విద్యార్థులు ప్రతి రోజు హాజరు కావాలని, లేకుంటే మీరే ఇంటికి వెళ్లాల్సి ఉంటుందని టీచర్లను హెచ్చరించారు. తర్వాత అదే ప్రాంగణంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేయగా, ఒక విద్యార్థి మాత్రమే హాజరయ్యాడు. అంగన్‌వాడీ కేంద్రంలోని 12 మంది రోజూ వచ్చేలా పని చేయాలని అంగన్‌వాడీ టీచర్‌ను హెచ్చరించారు. కెనాల్ కాల్వ పైనుంచి విద్యార్థులను అంగన్‌వాడీ కేంద్రానికి, పాఠశాలకు పంపించేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారని, కెనాల్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలని గ్రామస్తులు కోరారు. స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సమస్యలపై రమేశ్ అనే యువకుడు కలెక్టర్‌కు ఇటీవల లేఖ పంపించగా.. అతడి ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో రమేశ్ లేకపోవడంతో సత్య శారద వెనుదిరిగారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, నెక్కొండ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అప్పల్‌రావుపేట స్కూల్‌లో పారిశుధ్య పనులను మెరుగుపరిచి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. నెక్కొండ హై స్కూల్‌లో ఓ విద్యార్థిని పాఠం చదవమని కోరగా.. అతడు చదవలేకపోవడంతో పరిస్థితిని మార్చాలని హైస్కూల్ హెచ్ఎంకు సూచించారు. నెక్కొండలో శిథిల భవనంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మరో చోటుకు మార్చాలని సూచించారు. అనంతరం ఏవో కార్యాలయాన్ని సందర్శించగా, ఏవో లేకపోవడంపై ఆరా తీశారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లినట్లు జేడీఏ కలెక్టర్‌కు తెలిపారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలి

తోపనపల్లిలో గ్రామైక్య సంఘం సమావేశానికి కలెక్టర్ హాజరై వారితో చర్చించారు. మహిళలు వ్యక్తిగతంగా కిరాణం, మీసేవ కేంద్రం వంటి వ్యాపారాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రాన్ని తనిఖీ చేశారు. గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ కోసం వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో వీరేశ్, ఆర్ఐ నరేందర్ ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుదారుడితో మాట్లాడుతున్న కలెక్టర్

ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం

నర్సంపేట, జూలై 19: నర్సంపేట ఆర్టీసీ డిపోకు ఆదాయం ఎక్కువ రావడానికి కృషి చేసిన డ్రైవర్లు, కండక్టర్లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అవార్డులు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ నర్సంపేట ఆర్టీసీ డిపోను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎక్కువ రాబడి తీసుకొచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, సూపర్‌వైజర్ డీఎస్ నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం సాంబయ్య

జాతీయస్థాయి కబడ్డీకి ధర్మారం విద్యార్థులు

గీసుగొండ, జూలై 19: వరంగల్ 16వ డివిజన్ ధర్మారం జడ్పీహెచ్ఎస్‌లో తొమ్మిది, పదో తరగతి చదవుతున్న ఒర్సు హరీశ్, కిశోర్ ఈ నెల 17న వరంగల్‌లోని రంగశాయిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 25న హర్యానా రాష్ట్రంలో జరుగనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు హెచ్ఎం సాంబయ్య తెలిపారు. విద్యార్థులను శుక్రవారం ఉపాధ్యాయుడు కుమారస్వామి, పీఈటీ వజ్ర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకోవాలి

వర్ధన్నపేట, జూలై 19: మహిళల ఆర్థిక ప్రగతి కోసం డీఆర్డీఏ ద్వారా అమలు చేస్తున్న మహిళాశక్తి పథకాన్ని గ్రామీణ మహిళలు వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రేణుకాదేవి సూచించారు. ఇల్లంద సమీపంలో మునుకుంట్ల స్వరూప నిర్వహిస్తున్న ఫ్యాట్టీ మదర్ యూనిట్‌ను శుక్రవారం డీఆర్‌డీఏ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సంఘాల ద్వారా తీసుకునే రుణాలను ఇతర అవసరాలకు వినియోగించకుండా వ్యాపారాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వరూప ఫ్యాట్టిఫాం నిర్వహణపై వారు వివరాలు తెలుసుకొని అభినందించారు. కార్యక్రమంలో డీపీఎం సరిత, ఏపీఎంలు వేణు, అశోక్, సీసీ కొమురయ్య, వీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో పోలీసుల తనిఖీ

గుట్కాలు, సిగరెట్ల బ్యాగులు స్వాధీనం, ఇద్దరు అరెస్టు

పట్టుకున్న గుట్కా బ్యాగ్‌లను చూపుతున్న పోలీసులు

మట్టెవాడ, జూలై 19: ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసుల ద్వారా నగరానికి గుట్కా ప్యాకెట్లు చేరినట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని టాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. బీట్‌బజార్‌లోని హెచ్ఎంటీ ట్రాన్స్‌పోర్ట్, ఏసీపీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో దాడులు చేసి రూ. 8.79 లక్షల విలువైన గుట్కా, సిగరెట్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజపురోహిత్, జెబ్బర్ కాలారియా ధీర్‌జను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి మట్టెవాడ స్టేషన్‌లో అప్పగించారు. సీఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి పల్లె మల్లేశ్ సస్పెన్షన్

రాయపర్తి, జూలై 19: బురహాన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్‌రావు హత్య నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పల్లె మల్లేశ్‌ను పోలీసులు ఏ2గా చేర్చినట్లు తెలిసిందని, ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్ తెలిపారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నర్సయ్య, కృష్ణారెడ్డి, మాంజ్యానాయక్, పంతులునాయక్, ఏసీ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గబ్బెట బాబు, చిర్ర మల్లయ్య, చేగొండ ప్రభాకర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- పలు గ్రామాల్లో వైద్య శిబిరాల ఏర్పాటు
- పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన

ఖానాపురం: విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సతీశ్

కరీమాబాద్/ నల్లబెల్లి/ ఖానాపురం/ చెన్నారావుపేట/ కాశీబుగ్గ/ సంగెం/ రాయపర్తి, జూలై 19: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన వైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్‌లో దోమల నివారణ చర్యలు చేపట్టారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని సాయిరెడ్డిపల్లెలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఆచార్య ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మహంతి, సాంబమూర్తి, రజిత పాల్గొన్నారు. అంతేకాకుండా ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ సబ్ సెంటర్ ఆధ్వర్యంలో అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్ విద్యార్థులకు, ధర్మారావుపేట సబ్‌సెంటర్ పరిధిలోని బాలుతండాలో డాక్టర్ సునీత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసి సీజనల్ వ్యాధులపై వివరించారు. శుభ్రత పాటించాలని, ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది భాస్కర్, సుజాత, రమాదేవి, విజయ, విజయారాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్, పాపయ్యపేట, కోనాపురంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సరోజ వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో భవాని, సూపర్‌వైజర్ సువార్త, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అంతేకాకుండా వరంగల్ 20వ డివిజన్‌లోని శాంతి నగర్, పద్మనగర్ ఏరియాలో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ ఇంటింటికీ వెళ్లి పరిసరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలన్నారు. ఏఈ సౌజన్య, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శరత్, జవాన్ బుట్టి బాబు పాల్గొన్నారు. 13వ డివిజన్‌లో మలేరియా సిబ్బందితో కార్పొరేటర్ సురేష్‌జోషి వీవర్స్ కాలనీ, ఎంహెచ్‌నగర్‌ను పరిశీలించారు. కార్పొరేషన్ మలేరియా హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, రవి, ధర్మారావు, అనిల్, వినయ్, సమ్మయ్య, కొమురమ్మ, శ్యామల పాల్గొన్నారు.

సంగెం మండలంలోని మొండ్రాయిలో వైద్య శిబిరం నిర్వహించారు. మొండ్రాయి పల్లెదవాఖాన వైద్యాధికారి శివరాజ్ వైద్య పరీక్షలు నిర్వహించారు.

రాయపర్తి మండలంలోని ఊకల్ పల్లెదవాఖాన ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఐశ్వర్య గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

జిల్లాలో 20.7 మిల్లీ మీటర్ల వర్షపాతం

ఖిలావరంగల్, జూలై 19: జిల్లాలో శుక్రవారం సగటున 20.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా రాయపర్తిలో 42.8 మిల్లీ మీటర్లు, అత్యల్పంగా చెన్నారావుపేట మండలంలో 3.6 మి.మీ. వర్షం కురిసింది. గీసుగొండలో 35.4, దుగ్గొండిలో 22.4, నల్లబెల్లిలో 16,2, నర్సంపేటలో 17.2, ఖానాపురంలో 18.0, సంగెంలో 14.8, వర్ధన్నపేటలో 19.6, పర్వతగిరిలో 18.6, నెక్కొండలో 10.2, ఖిలావరంగల్‌లో 22.4, వరంగల్‌లో 28.0 మి.మీ వర్షపాతం నమోదైనట్లు సీపీవో వెల్లడించారు.

గుడుంబా విక్రయదారుల అరెస్ట్

రాయపర్తి, జూలై 19: గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి ఖమ్మం సెంట్రల్ జైలుకు తరలించినట్లు వర్ధన్నపేట అబ్కారీ శాఖ సీఐ స్వరూప తెలిపారు. మండలకేంద్రానికి చెందిన చందు రాజకొమురమ్మ, తిర్మలాయపల్లికి చెందిన తిరుపతి యాకయ్యను జైలుకు తరలించినట్లు చెప్పారు. అలాగే, పెర్కవేడుకు చెందిన మహ్మద్ సలీమాను గతంలో తహసీల్దార్ ఎదుట రూ. 50 వేలకు బైండోవర్ చేశామని, తిరిగి గుడుంబా విక్రయించడంతో ఆమెపై బ్రీచ్ కేసు నమోదు చేసి వర్ధన్నపేట ఎస్‌బీఐలో రూ. 50 వేల ధరావత్ సొమ్మును జమ చేయించినట్లు వివరించారు.

రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని వినతి

రాయపర్తి, జూలై 19: మైలారంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులకు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ దళిత జన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గబ్బెట బాబురావు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభానుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఉన్న మైలారం నుంచి నిత్యం వందలాది మంది వరంగల్, హనుమకొండ నగరాలు, రాయపర్తి, తొర్రూరు, ఖమ్మం వంటి పట్టణాలకు రాకపోకలు సాగిస్తున్నట్లు బాబురావు చెప్పారు.

ప్రతి హామీని అమలు చేస్తాం: ఎమ్మెల్యే

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట, జూలై 19: ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నీ అమలు చేస్తామని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ఇల్లందలోని ఎస్సీ కాలనీకి చెందిన సాతుపెల్లి సంపత్(35) మృతి చెందగా, శుక్రవారం ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి కాలనీలో తిరుగుతూ సమస్యలను మహిళలు, వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని పేదలకు త్వరలోనే ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అబ్బిడి రాజిరెడ్డి, ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న, మార్నేని వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

ఘనంగా బ్యాంకుల దినోత్సవం

మాట్లాడుతున్న డిప్యూటీ జోనల్ మేనేజర్ హితేంద్ర శ్రీవాస్తవా

కాశీబుగ్గ, జూలై 19: వరంగల్ ఓసిటీలో శుక్రవారం బ్యాంకుల జాతీయకరణ దినోత్సవాన్ని బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రగతి ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ మేనేజర్ హితేంద్ర శ్రీవాస్తవా, లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు హాజరై వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలపై వివరించారు. అనంతరం రైతులు, డ్వాక్రా సంఘాల మహిళలకు రుణ మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ సురేంద్రసింగ్ చౌహా, బ్యాంకు సిబ్బంది, ఆర్బీలు, రైతులు పాల్గొన్నారు.

విషజ్వరాలపై